epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 01 | సంచిక : 147 | శనివారం | 02.11.2024



## వెలుగు దివ్వెలు..

### ఘనంగా దీపావళి వేడుకలు

దీపావళి పర్వదినాన్ని అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. గురువారం దీపాలను వరసలుగా పేర్చి వెలిగించి ఆనందం పంచుకున్నారు. శుక్రవారం ప్రత్యేకంగా లక్ష్మీ పూజలు.. ఊరువాడా తేడా లేకుండా కేదారేశ్వర నోములను నిష్టతో జరుపుకున్నారు. పిల్లలు, పెద్దలు అంతా కలిసి పటాకులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. పండుగ సందర్భంగా బంధుగణం అంతా రావడంలో ఇండ్లన్నీ కలకలలాడయి. - మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి

---

## సమగ్ర సర్వే జాగ్రత్తగా చేపట్టాలి

. జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా

3 లో

## దయాకర్‌రావుపై చర్యలు తీసుకోవాలి

. పాలకుర్తి పీఎస్‌లో ఫిర్యాదు

2 లో

General News



# దయాకర్‌రావుపై పీఎస్‌లో ఫిర్యాదు

**పాలకుర్తి , మన చౌరాస్తా :** పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి పై ఓ వ్యక్తితో అనుచిత వ్యాఖ్యలు చేయిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పై కేసు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు గాదపాక భాస్కర్, లావుడియా భాస్కర్ నాయక్ లు పాలకుర్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తుంటే మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు గిట్టకపోవడంతో కొందరిని పావులాగా వాడుకుంటూ విమర్శలు చేయిస్తున్నాడని అన్నారు. రుజువు లేని నేరారోపణలు చేయిస్తూ ప్రజలను రెచ్చగొట్టే విధంగా దయాకర్ రావు రాజకీయాలు చేస్తున్నాడని,శాంతి భద్రతల ఉల్లంఘనకు కుట్రలు చేస్తున్న దయాకర్ రావుతో పాటు సదరు వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ రాష్ట్ర నాయకులు గుగ్గిళ్ళ ఆదినారాయణ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, పాలకుర్తి మాజీ ఉపసర్పంచ్ మారం శ్రీనివాస్, దేవస్థాన మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోనే మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# నేడు బీసీ రిజర్వేషన్లపై బహిరంగ విచారణ

**వరంగల్ , మన చౌరాస్తా :** తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్ల దామాషా ను పేర్కొనే అంశంపై బహిరంగ విచారణ కోసం విజ్ఞప్తులు కోరుతున్నారు. తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ , సభ్యులు రాష్ట్రంలోని స్థానిక సంస్థల వారీగా వెనుకబాటు తనం దాని స్వభావం, ప్రభావాన్ని సమకాలీన క్షుణ్ణమైన అనుభవ పూర్వక విచారణ నిర్వహించటానికి హనుమకొండ కలెక్టర్ కార్యాలయం లో హాజరవుతున్నారు. ఈ విచారణ నేడు (శనివారం ) ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు హనుమకొండ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించనున్నారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని హనుమకొండ, వరంగల్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, జనగామ లోని అన్ని కులాలకు సంబంధించినటువంటి ఆసక్తి కలిగిన ప్రతినిధులు, వారి కులాలలో ఉన్నటువంటి సమస్యలు, రాజకీయపరమైన, సామాజికపరమైన, ఆర్థికపరమైన అభ్యర్థనలు, సలహాలతో పాటు ఆక్షేపణలను కమిషన్ చైర్మన్ లేదా సభ్య కార్యదర్శి పేరిట బహిరంగ విచారణ రోజున 6 సెట్ల కాపీలతో పాటు అఫీడవిట్ సమర్పించి ప్రత్యక్ష విచారణకు హాజరు కావాలి.



# ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ శుక్రవారం తనిఖీ చేశారు. నిర్వహకులు సమస్యలు తెలుపగా ఆయన సివిల్ సప్లై డీఎంతో మాట్లాడి వెంటనే మూడు లారీలు పంపించి కాంట వేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని ఆదేశించారు. ఆయన వెంట తహసీల్దార్ ఎన్.టి ప్రకాశ్ రావు తదితరులు ఉన్నారు.



# ఇందిరా గాంధీకి ఘన నివాళి

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** భారత దేశ మొదటి మహిళా ప్రధాన మంత్రి, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని బచన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మండల నాయకులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ నాయకులు, జిల్లా నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, యూత్ కాంగ్రెస్ ఎన్ఎస్‌యూఐ నాయకులు పాల్గొన్నారు.

# బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి

- **బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి**

**చేర్యాల, మన చౌరాస్తా :** బీజేపీనే అభివృద్ధి సాధ్యమని రానున్న రోజుల్లో తెలంగాణలో బిజెపి ప్రభుత్వ ఏర్పాటు ఖాయమని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం జనగామ బిజెపి పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ప్రేమేందర్ రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత రెడ్డిల సమక్షంలో చేర్యాల పట్టణానికి చెందిన విద్యాసంస్థల డైరెక్టర్, విద్యావంతుడు కర్క తిరుపతిరెడ్డి తన అనుచరులతో కలిసి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజులు బిజెపి పార్టీవేనని డబల్ ఇంజన్ సర్కార్ తెలంగాణలో రావడం ఖాయమని అన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు దశమంత రెడ్డి, సిద్దిపేట జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి తోకల ఉమారాణి, రాష్ట్ర నాయకులు అంకుగారి శశిధర్ రెడ్డిలు మాట్లాడుతూ వీరి చేరికతో చేర్యాల ప్రాంతంలో బిజెపి బలపడుతుందని పార్టీకి మంచి ఆదరణ లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ అసెంబ్లీ కన్వీనర్ దండ్యాల లక్ష్మారెడ్డి, నాయకులు కుర్రారం బాల నర్సయ్య, రాపాక బుచ్చిరెడ్డి, మోకు ఉదయ్ కుమార్ రెడ్డి, దారావత్ బిక్షపతి నాయక్, బానోతు లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



Local News



# జిల్లాలో కొనసాగుతున్న 'స్వీప్'

## ▪ కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

**జనగామ , మన చౌరాస్తా :** భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం, జిల్లా లోని జనగాం, ఘనపూర్ (స్టేషన్), పాలకుర్తి నియోజకవర్గాల్లో స్వీప్ (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలెక్టర్ల్ పార్టిసిపేషన్) కార్యక్రమాలు కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటన లో తెలిపారు. ఎన్నికల వ్యవస్థలో ప్రజలు చురుకుగా పాల్గొనడం గురించి అవగాహన కల్పించడమే స్వీప్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. శుక్రవారం జనగాం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో ఓటరు నమోదు శిబిరాలు నిర్వహించిన్నట్లు...ప్రత్యేకంగా, జనగాంలోని ఏకశిల డిగ్రీ కళాశాలలో జరిగిన ఓటరు నమోదు శిబిరంలో ఎన్నికల సిబ్బంది పాల్గొని, జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు చేరుకోనున్న విద్యార్థులకు ఫారం6 దరఖాస్తులను పంపిణీ చేశారన్నారు. జనవరి 1, 2025 అర్హత తేదీకి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్నవారు ఫారం6 ద్వారా ఆన్లైన్ లేదా ఆఫ్లైన్ లో నమోదు చేసుకోవాలని విద్యార్థులకు వివరించారన్నారు. అలాగే, తమ ఓటరు వివరాలలో ఏవైనా సవరణలు లేదా మార్పులు అవసరమైతే, ఫారం8 దాఖలు చేయడం ద్వారా చేసుకోవచ్చని విద్యార్థులకు, పౌరులకు అవగాహన కల్పించారని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషా షేక్ తెలియజేశారు.

### సమగ్ర సర్వే జాగ్రత్తగా చేపట్టాలి

మున్సిపల్ పరిధిలో చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వేను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పరిశీలించారు. శుక్రవారం మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లుతో కలిసి కలెక్టర్ జనగామ మున్సిపల్ లోని 21, 22, 25వ వార్డుల్లో పర్యటించి.. సర్వే తీరును చెక్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలన్నారు.



# ముంగిళ్లలో వెలుగులు

## ఘనంగా దివాళి వేడుకులు





# కొమ్మూరి చొరవతో రిజర్వాయర్ నీటి విడుదల

**చేర్యాల, మన చౌరాస్తా :** డీసీసీ ప్రెసిడెంట్ కొమ్మూరు ప్రతాపరెడ్డి చొరవతోనే తపస్పల్లి రిజర్వాయర్ ద్వారా నీటిని విడుదల చేశారని చేర్యాల యూత్ కాంగ్రెస్ మండల నాయకులు ఆరుట్ల వినీత్ అన్నారు. చేర్యాల మండలంలోని కడవేరుగు చెరువు మత్తడితో పోస్తుండడంతో దానిని సందర్శించి మాట్లాడారు. నీటి విడుదలకు కృషి చేసిన కొమ్మూరి ప్రతాప రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు దొంగల లింగారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బాగోతం బాలచంద్రం, యూత్ అధ్యక్షుడు నీరటి విజయ్, సీనియర్ నాయకులు జల్లి అంజయ్య, తాడం భూపతి, కామినేని నరేందర్, ఫరీద్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ డీఎంహెచ్‌వోగా డాక్టర్ సాంబశివరావు



**వరంగల్ ,మన చౌరాస్తా :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ హైదరాబాద్ ఆర్డర్స్ ప్రకారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ బి సాంబశివరావు బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన డాక్టర్ కె వెంకటరమణ కరీంనగర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా వెల్లారు. వరంగల్ జిల్లాలో డిప్యూటీ డిఎంహెచ్వో గా బాధ్యతలు నిర్వహిస్తున్న డాక్టర్ ఎన్ గోపాల్ రావు ములుగు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా వెల్లారు. డాక్టర్ సాంబ శివరావు మాట్లాడుతూ జిల్లాను సమన్వయ సహకారంతో మంచి సేవలు అందించి ముందు వరుసలో ఉంచడానికి ప్రయత్నం చేద్దామని తెలిపారు. బదిలీపై వెళ్తున్న డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ అందరి సహకారంతో విజయవంతంగా నిర్వహించన్నానారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ కే వెంకటరమణ ,డాక్టర్ సాంబశివరావు, డాక్టర్ గోపాలరావు ,డాక్టర్ పద్మశ్రీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# కలెక్టర్‌ను కలిసిన డీఎంహెచ్‌వో

**జనగామ, మన చౌరాస్తా :** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా నియమితులైన కె.మల్లికార్జునరావు శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వన్ బాషాను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

మన చౌరాస్తా
02.11.2024 శనివారం




# సంక్రాంతికి వస్తున్న వెంకీ

**మన చౌరాస్తా, సినిమా :** అగ్ర కథానాయకుడు వెంకటేష్ నటిస్తున్న తాజా చిత్రానికి 'సంక్రాంతికి వస్తున్నాం' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. అనిల్ రావిపూడి దర్శకుడు. ఎఫ్-2, ఎఫ్-3 చిత్రాల తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో వస్తున్న మూడో చిత్రమిది కావడం విశేషం. దీంతో ఈ సినిమాపై ఇప్పటికే అంచనాలు ఏర్పడ్డాయి. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. శుక్రవారం టైటిల్‌ను ప్రకటించడంతో పాటు ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. హీరో, ఆయన భార్య, మాజీ ప్రేయసి మధ్య నడిచే ట్రయాంగిల్ క్రైమ్ ఎంటర్‌టైనర్ ఇదని, ఆద్యంతం హాస్యప్రధానంగా ఆకట్టుకుంటుందని చిత్రబృందం పేర్కొంది. మీనాక్షి చౌదరి, ఐశ్వర్యరాజేష్ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం భీమ్స్ సిసిరోలియో, రచన-దర్శకత్వం అనిల్ రావిపూడి.